


శ్రీ షిర్డీ సాయిబాబా




శ్రీ భరద్వాజ మాస్టర్



శ్రీ సుబ్బరామయ్య గారు



శ్రీ వెంకయ్యస్వామి



శ్రీ దత్తాస్వామి

# శ్రమతో సేవ - సేవతో కైవల్యం


వ్యవస్థాపకులు: శ్రీ సాయి మాస్టర్ సేవా ట్రస్ట్ ఎడిటర్ : గొర్తి సాయి సుబ్రహ్మణ్యం


శ్రీ సుబ్బరామయ్య సార్ జీవిత విధానం ద్వారా బోధించిన "శ్రమతో సేవ - సేవతో కైవల్యం" ను అనుసరించి మా జన్మలు ధన్యం గావించుటకు ఈ మాసపత్రికను ప్రారంభిస్తున్నాము. శ్రీ సుబ్బరామయ్య సార్ మనకందించిన అనుభవాలను, సాంగత్య స్మృతులను, సార్ ఆచరించి బోధించిన అమూల్య విషయాలను స్మరించుకొనుటకు, మహాత్ములు బోధించిన సత్సంగ, సద్గ్రంధ పఠనలకు ప్రేరణగా ఈ మా చిన్న సేవ.
గమనిక : ఎవరైనా ఈ మాగజైన్ లో తమ వ్యాసాలను, అనుభవాలను పంచుకోదలిచినవారు saimaster.sevatrust@gmail.com కు e-mail చేయగలరు


సంపుటి : 06

సంచిక : 05

ఆశ్వయుజ పౌర్ణమి

November 8, 2022


**నేపథ్యం:**

**మోక్షేచ్ఛ**


## పూజ్యశ్రీ సుబ్బరామయ్య సార్ ప్రవచనం

మానవ జీవితాన్ని ఎలా సద్వినియోగం చేసుకోవాలో సార్ సూచించిన పనులు :


అన్ని జీవులలో భగవంతుడే ఉన్నాడు. ఏ జీవిని ఆదరించినా ఆయనకు సంతోషం కలుగుతుంది. ఏ జీవిని తిరస్కరించినా, హింసించినా ఆయన చాలా నొచ్చుకుంటాడు.


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్



శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దత్తాస్వామి

తద్విద్ధి ప్రణిపాతేన పరిప్రశ్నేన సేవయా |

ఉపదేక్ష్యంతి తే జ్ఞానం జ్ఞానినస్తత్త్వదర్శినః ||





సద్గురు శ్రీ సుబ్బరామయ్య మహారాజ్


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దత్తాస్వామి

[redacted]

# విషయ సూచిక


| # | విషయం | పేజీ నెంబర్ |
|---|---|---|
| 1 | సంపాదకీయం | 3 |
| 2 | మోక్షేచ్ఛ గూర్చి శుక మహర్షికి నారద మహర్షి బోధ | 9 |
| 3 | శ్రీ భరద్వాజ మాస్టారు చెప్పిన "ఇపుడే, ఈ జన్మలోనే ముమ్మాటికి ముక్తిని పొందే మార్గం" | 17 |
| 4 | భక్తుల అనుభవాలు | 22 |
| 5 | సార్ సత్సంగం ( డైరి విషయాలు) | 23 |
| 6 | సార్ లెటర్లు | 25 |
| 7 | సార్ సత్సంగం | 31 |
| 8 | మహాత్ముల వాక్యాలు | 33 |


## సంపాదకీయం

**దుర్లభం త్రయమేవై త దైవానుగ్రహహేతుకమ్, మనుష్యత్వం ముముక్షుత్వం మహాపురుషసం శ్రయః. - వివేక చూడామణి**

**మూడు విషయాలు దుర్లభము 1. మానవ జన్మ రావటం 2. మోక్షము కావాలనే కోరిక 3. మహాత్ములను సమాశ్రయమవటం**

మనందరికి మానవ జన్మ లభించింది, పైగా భగవంతుని కృప వలన సాయిబాబా లాంటి సద్గురు దర్శనము, ఆశీస్సులు లభించాయి. అంతేగాకుండా సద్గురువు మన జీవితాలలో కొన్ని ఇబ్బందికరమైన పరిస్థితుల నుండి కాపాడిన సందర్భాలు (తరచి చూస్తే) తప్పకుండా ఉన్నాయి. కల్పతరువు లాంటి ఆ సద్గురు సన్నిధి లభించిన తర్వాత మనము నిరంతరమూ ఆయన సేవ చేయగలుగుతున్నామా ? మరియు మోక్షము కోసమే మన జీవితాన్ని నడుపుతున్నామా? అంటే ఏమో చెప్పలేము. కానీ ఆ కోరిక లేకపోతే మన జీవితము సార్థక మైనట్లు కాదు అంతేగాకుండా మనకిచ్చిన ఈ మానవ జన్మ అవకాశం వృధా అయిపోతుంది.

అందుకే **"సత్య తత్వ బోధకాయ సాధు వేషాయతే - నిత్య మంగళ దాయకాయ నిత్య మంగళం"** అని సాయిబాబా, శ్రీ వెంకయ్య స్వామి ఆరతులలో చెప్పినట్లు సద్గురువులందరూ మనము అడిగినా, అడగక పోయినా మనందరికీ శుభములు ప్రసాదిస్తూ మనల్ని సత్యమునకు దరి చేరుస్తున్నారు. సాయిబాబా "ఈ సత్ బ్రాహ్మణుడు లక్షలాది జనాన్ని శుభ్ర మార్గంలో గమ్యం చేరుస్తాడు" అని ఇచ్చిన వాగ్దానం ఇచ్చారు. గమ్యం (దీనినే మోక్షం అని కూడా అంటారు) అంటే "అంతటా ఆయన తప్ప వేరే దేమియునూ లేదు" అని అనుభవము ఇచ్చి దానిలోనే మనల్ని

[redacted]

రమింపచేస్తారు. అలా చెందటం వలన శాశ్వత శాంతి, ఆనందాలను మనం పొందగలుగుతాము. శ్రీ భరద్వాజ మాస్టారు గారు “మతం ఎందుకు?” అనే గ్రంధంలో అష్టావక్ర మహర్షి చెప్పినది ప్రస్తావిస్తూ **“అన్ని (కోటాను కోట్ల) జీవరాశీ తమ జీవితాలలో పొందే ఆనందం అంతా కూడా ఆత్మజ్ఞాని పొందే సుఖంలో లక్షో వంతు కూడా ఉండదు”** అని వ్రాసారు.

అట్టి ఆత్మ సుఖం (తృప్తి శాంతుల) తో జీవనం సాగించే మార్గము రుచి చూపుటకు, అందులో స్థిర పరచుటకు సద్గురువులందరూ భక్తుల స్థాయిలను బట్టి వివిధ అనుభవాలను ప్రసాదిస్తారు.


**శ్రీ సుబ్బరామయ్య సార్, భరద్వాజ మాస్టారు మోక్షేచ్ఛ తో ఎలా ప్రయత్నం చేసి జీవన్ముక్తులుగా ఎలా జీవించారో కొన్ని సంఘటనలు:**

1. శ్రీ సుబ్బరామయ్య సార్ ఒక డైరీ లో “ఈ జన్మ లోనే మోక్షము పొంది తీరాలి” అని వ్రాసుకున్నారు అని వారి పుత్రిక చెబుతారు. శ్రీ స్వామి వారు కూడా శ్రీ సార్ కు “ఈ జన్మలోనే ముక్తి పొందుతారు” అని వ్రాసి ఇచ్చిన చీటి ఒక భక్తురాలు (స్వామికి చీటీ చూడాలి అని చేసిన ప్రార్ధన మీదట) చూపటం విశేషం.


2. శ్రీ సార్ నిద్ర, ఆహారాలు లెక్క చేయక శ్రీ వెంకయ్య స్వామి ఆరాధనకు “అవధూత లీల” పుస్తకము రావటానికి శ్రమించి గురు సేవ చేయటం శ్రీ సార్ మొక్షేచ్ఛ కు ఉదాహరణ.


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దగ్గాస్వామి

[redacted]

3. శ్రీ భరద్వాజ మాష్టారు ఇష్టాయిష్టాలు జయించే సాధన, ఎన్నో వ్యయప్రయాసలకు ఓర్చి మహాత్ముల సాంగత్యములో తరచూ గడపటం, మొక్షేచ్ఛ కలిగిన సాధకులు ఎలా ఉంటారు అని తెలపడమే కాక, పరిత్యాగానికి శారీరిక-మానసిక తర్ఫీదు ఇచ్చే మార్గ దిక్సూచి.
4. శ్రీ సార్, మాష్టార్లు అహోరాత్రాలు - జీవన పర్యంతం నిరంతర గురు సేవలో గడపటం.

భగవద్గీతలో చెప్పిన దానికి వ్యాఖ్యానంగా శ్రీ భరద్వాజ మాస్టర్ శ్రీ సాయినాథ ప్రబోధామృతంలో **“వివేకికి అనంతమైన జన్మపరంపరలో ద్వంద్వాలనే తిరుగలిరాళ్ళ మధ్య నలిగిపోవడంకంటే ఒకటి రెండు జన్మలయిట్టి తీవ్రకృషితో దుఃఖాన్ని శాశ్వతంగా అతిక్రమించడం సులువని తెలుసుకుంటాడు. బుద్ధిహీనుడు యిది కష్టమని ఎంచి, యత్నించక ఘోర దుఃఖసాగరంలో శాశ్వతంగా మగ్గుతాడు. "దమ్మిడీ లాభానికి ఏగాని క్షవరం" (Penny wise, Pound foolish) అన్నట్లుంది అవివేకి బ్రతుకు. అట్టి జీవులను అవివేక సుషుప్తిలోంచి మేల్కొలిపి శ్రేయోమార్గానికి లాగ యత్నించడమే ధర్మసూక్ష్మము నెరిగిన 'సర్వభూతహితేరతుడు' చేసే క్రియ. అది కాయికము, వాచికము గూడ. ధర్మాన్నెరిగినవాడు సాటివారికి ధర్మాన్నెరిగించి వారి నందు ప్రేరేపించాలి. ఇట్టి ధర్మదృష్టి లోపించడమే కౌరవులలోని లోపం. అది కల్గి యుండడంలోనే పాండవుల ఆధిక్యత”.**

మరి మన తక్షణ కర్తవ్యము ఏమిటి అంటే? నిర్ణీత కాలంలో శ్రద్ధతో మహనీయుల చరిత్ర పారాయణ చేయటం, ఆ మహనీయులు మనకు చేసిన మేలుకు కృతజ్ఞత కలిగి ఉండి, దానిని ప్రతిరోజూ సద్గురువుకు వ్యక్తం

[redacted]

చేయాలి. **ఏఏ మహత్తర గుణ, సామర్థ్యాలను కావాలని కోరినా అందుకు యత్నించలేమో వాటిని గూర్చి ఎంతో ఆశగా గాఢంగా చింతన చేయడంలో మనలను మనం మరవాలి. మరుజన్మలలో తప్పక అవి గలుగుతాయి. ఎంత తీవ్రంగా చేస్తే అంత త్వరలో చివరకు ఈ జన్మలోకూడా కలుగగలవు. ఇలా చెయ్యటానికి కొన్ని ఉదాహరణలు శ్రీ భరద్వాజ మాస్టారు చెప్పారు:**


- ఒక్కొక్కప్పుడు పవిత్ర గంగాతీరాన మర్రిచెట్టు క్రింద ఆశ్రమంలో నారబట్టలతో, ధునితో తన్మయ ధ్యానావస్థలో కాలగతి తెలియని శాంతిలో మానసికంగా జీవించాలి.
- మరొకప్పుడు నాయిల్లు, కుటుంబము అన్న భావాన్ని విడచి అవధూతగా ఆసేతు హిమాచల పర్యంతం మహారణ్య, గుహ, తీర్థ స్థానాలలో మజిలీ చేస్తూ తిరిగే వానిలా మనను మనం భావించాలి. ఒకప్పుడపట్టి పర్యటనలలో సాయివంటి గురువు తారసిల్లగా సాయి తన గురువును సేవించినట్లు సేవిస్తూండాలి మానసికంగా. హిమాలయ గుహలలో "మిలారేపా"లా మానసికంగా జీవించాలి: "శ్రీ గజానన్" లాగ ఆహార జలపానాదులలో శుద్ధాశుద్ధ భేదాన్ని విడిచి పరబ్రహ్మాలో లీనమయ్యే రోజు గురించి కలలు గనాలి చాలాసేపు.
- వశిష్ఠ, దత్తాత్రేయ, రమణ, శుకాదుల సన్నిధిలో దీర్ఘ కాలం మానసికంగా వుండాలి. పురాణాదుల పఠనలలో గల మహిమ యిదే.


[redacted]

ఇవి సత్వాన్ని పెంచుతాయి. ఇలాకాక లౌకిక విషయక చింతలు తమస్సును పెంచుతాయి.

- కాలగతిలో ధ్యాసను జోడించి జరపాలి. విధిగా త్రికాలాలలోనూ మూడు రకాల సాధనలు క్రమబద్ధంగా చేయాలి.
- బ్రాహ్మీ ముహూర్తంలో లేచి, నదీ స్నానం చేసి తెల్లవారే దాకా ధ్యాన సమాధిలో నిద్ర మత్తు లేక చేస్తున్నట్లు, తర్వాత త్రికాలాలూ మూడు రకాల సాధనలు చేయడంలో రోజులో ఏమరుపాటు, విసుగు, అలసట తెలియని రీతిన సాధన చేయగల సత్వ మూర్తులుగా మనలను భావించుకొని మానసికంగా అలా చేయాలి. అలా చేయడానికి కావలసిన శారీరక, మానసిక ధార్యం కలవారుగా మనలను మనం భావన చేయాలి.
- స్త్రీలు అలాగే అనూయ, మైత్రేయి మొదలైన ఋషిపత్నులు, పతివ్రతలను, వారి తపోధర్మ పటిమను ధ్యానించి, వారిని ప్రార్థించి వారి ఆశ్రమాలలో మానసికంగా నివసించి మనువులోని స్త్రీ ధర్మాలను వారినుంచి విని, వారి ఆశీస్సులను, ప్రసాదాన్ని పొందినట్లు భావించవచ్చు.









సద్గురువు ఆశించినట్లు వివేకవంతులమై ఒకటి రెండు జన్మలు యిట్టి తీవ్రకృషితో దుఃఖాన్ని శాశ్వతంగా అతిక్రమించే బుద్ధి కుశలతను మనందరికీ ఇవ్వమని ప్రార్థిద్దాం!

మీ ప్రసాద్

## సుఖ మహర్షికి నారద మహర్షి బోధ

మహామహోపాధ్యాయ సద్గురు డా|| కె. శివానంద మూర్తి గారు వ్రాసిన మార్గదర్శకులు మహర్షులు (మూడవ భాగం) గ్రంథంలో నారద మహర్షి సుఖ మహర్షికి మోక్షేచ్ఛ గురించి బోధించినది ఇక్కడ ప్రస్తావిస్తున్నాము:

వ్యాసుడికి కుమారుడిగా శుక మహర్షి పుట్టాడు. వాళ్లిద్దరూ ఉండగా నారదుడు ఒకమాటు వ్యాసాశ్రమానికి వెళ్ళాడు. అక్కడ అంతా నిశ్శబ్దంగా ఉంది. ఆశ్రమంలో వేదఘోష వినబడటం లేదు, ఆయనకు సందేహం వచ్చి, "వ్యాస మహర్షి ఆశ్రమంలో వేదములు వినబడకపోవటం ఏమిటి?" అని అడిగాడట.. దానికి వ్యాసుడు, "మాకు శిష్యులు లేరు" అన్నాడట. అప్పుడు నారదుడు, - “నీకొడుకు జ్ఞాని, వేదశాస్త్రవిజ్ఞానంలో గొప్పవాడే! నీకేమో శిష్యులు లేరు. కానీ వేదం వినబడకపోతే ఆశ్రమం పవిత్రత ఎక్కడ ఉంటుంది?" అన్నాడు. "అందుకని జ్ఞాని అయిన శుకుణ్ణి కూర్చోబెట్టి నువ్వు వేదం చెపుతూ ఉంటే, అతడు పలుకుతూ ఉంటాడు. జ్ఞానికి కూడా వేదం

[redacted]

పవిత్రమయినదే! దాంతో తనకు నిమిత్తం లేదు అని అతడు అనుకోకూడదు. ఆశ్రమం ఎప్పుడూ కూడా. వేదఘోషతో నిండివుండాలి" అని ఆయన వాళ్ళతో ఆ పనిచేయించాడు..

అందుకు బదులుగా శుకుడు నారదుడిని, **"మహర్షీ! భూలోకంలో పుట్టినవాడికి హితమైనది ఏది? ఏది క్షేమకరమయినది? తెలుపవలసింది"** అని అడిగాడు. నారదుడు ఈ విధంగా బోధించాడు.

"**ఈ లోకంలో మనుష్యుడు జీవితకాలంలో, ఎప్పుడైనా ఒక్కమారైనా ముక్తిని కోరుకోకపోతే, ఆ మనుష్యుడు ప్రతీజన్మలో కూడా ముక్తికి దూరమై పోతూ ఉంటాడు**. 'నేను ఇప్పుడు బాగానే ఉన్నాను కదా!' అని ముక్తి కోరకపోతే, అది ఏనాటికీ లభించదు. 'నేను పుణ్యాలు చేస్తూనే ఉన్నాను, యజ్ఞాలు చేస్తున్నాను. నాకు ప్రతీ జన్మలోనూ ఆయుర్దాయం బాగానే ఉంది. సుఖంగానే ఉన్నాను. నాకు ముక్తి ఎందుకు?' అని ఎవరైనా అనుకుంటే పొరపాటే. వాడు ఆ ముక్తికి మరింతగా దూరమైపోతూనే ఉంటాడు. కాబట్టి ముక్తియందు ఎప్పుడో ఒకప్పుడు, ఏ కొంచమైనా కోరిక ఉండితీరాలి. అలా ముక్తియందు కోరిక లేనివాళ్ళకు, ఆ కోరికను వాళ్ళ హృదయాల్లో కలుగజేయవలసిన ధర్మం బ్రాహ్మణులదే సుమా! **ఎప్పుడో వినగావినగా ముక్తియందు వాళ్ళకు కాంక్ష కలుగవచ్చు.** అయినా ఆ వెంటనే వాళ్ళు అందుకు ఉద్యుక్తులు కాకపోవచ్చు. ఆ భావనలో ప్రవేశించక పోవచ్చు.

[redacted]

ఎప్పుడో ఒక్కక్షణం, అపరిమితమైన దుఃఖం కలిగినపుడు, లేదా ఇతరుల దుఃఖాన్ని చూచినప్పుడు, 'ఈ జన్మకు ముక్తి ముఖ్యంకదా, దానికంటే గొప్పవస్తువు లేదు' అనే ఒకభావం వాళ్ళకు నువ్వు కలిగించాలి. అది నీ ధర్మం" అని శుకుడికి బోధచేసాడు నారదమహర్షి.

"అదీగాక, నువ్వు మౌని వై ఆశ్రమంలో కళ్ళు మూసుకుని కూర్చుంటే, లోకంలో నీ పని ఎవరు చేస్తారు చెప్పు? అందుకని, ముక్తిని కోరమని ప్రజలకు చెప్పు. లేకుంటే వాళ్ళు ప్రతి జన్మలోనూ ముక్తికి మరింత దూరస్థులవుతారు" అని శుకుడికి కర్తవ్యాన్ని చెప్పాడు నారదుడు.

అప్పుడు, **"మోక్షమందు కోరిక కలిగినవాడికి మొట్టమొదట ఏం బోధించ మంటావు?"** అని అడిగాడు శుకుడు. **"అపరిగ్రహం అంటే, దేని నుంచీ, ఎవరినుంచీ ఏదీ ఆశించి తీసుకోకపోవడం, సర్వారంభపరిత్యాగిగా ఉండడం - ఈ రెండువిషయాలూ వాళ్ళకు బోధించు"** అన్నాడు నారదుడు.


తీసుకోవటం అనేది సంసారంలో మోక్షానికి వ్యతిరేకదిశలో వెళ్ళే మార్గం. మోక్షానికి సమీపవర్తికాదు. 'సర్వారంభపరిత్యాగం' అనేది సులభమైన మాట కాదు. భగవద్గీతలో భగవంతుడు వాడిన మాట ఇది. సర్వారంభ పరిత్యాగం అంటే, ఏ కార్యక్రమమూ ఆరంభించని సోమరితనం అని అర్థం కాదు. ఫలమందు అనాసక్తి, తాను కర్తగా ఆరంభించనివాడని అర్థం. అట్టివాడు


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దత్తాస్వామి

[redacted]

ఉత్కృష్టమైన జ్ఞానస్థితికి వెళతాడు. ఎందుకంటే, నేను చేస్తున్నాననే భావన పుణ్యాన్నో పాపాన్నో ఇస్తుంది. అందుకే మోక్షేచ్ఛఉన్నవాడికి, మనస్సులో నిస్సంగుడివై ఉండమని బోధించడమే సరియైనది అని చెప్పాడు నారదుడు.

ఇంద్రియములను గురించిన సుఖం ఒకటి ఉంది. ఇక్కడ వేడిగా ఉంటే నీడ దగ్గరికి వెళతాము. చెట్టు కిందికి వెళ్ళి నిలబడతాం చల్లగా ఉందని! మనకు తెలియకుండానే వెళతాం. జ్ఞాని కావచ్చు, విరాగి కావచ్చు, కాళ్ళు కాలితే ఎండలో కూర్చుంటాడా? నీడ దగ్గరికే వెళతాడు కదా! ఆ సమయంలో అతడు, తన దేహభావన, దేహాభిమానము జ్ఞాపకం తెచ్చుకుని దానిని జయించే ప్రయత్నం చేయాలని అతడికి ఉద్బోధ చెయ్యాలి. దేహంమీద అంత ప్రేమ ఏమిటి? అని ప్రశ్నించి, అతడియొక్క దోషాన్ని క్షాళనచెయ్యటమే గురువు యొక్క కర్తవ్యం.

శుకుడికి మోక్షమార్గం ఉపదేశించనక్కరలేదు. 'మోక్షం కోరేవాడికి ఎలా ఉపదేశించాలి?' అని శుకుడు అడిగితే, నారదుడు చెప్పుతున్నాడు. అది ఆ బోధలోని ఉత్కృష్టమైన విశ్లేషణ. "ఆత్మ మహిమ చాలా గొప్పది కదా! అందులోనే అన్నీ పుడుతున్నాయి. అన్నీ లయిస్తున్నాయి, అది ఒకటే ఉంది. కాని ఇవన్నీ అంటామే! దాని మహిమ తెలుసుకోవటం అంటే మనసుతో, బుద్ధితో తెలుసుకోవటమనేకదా నీ ఉద్దేశ్యం? మనస్సుకి

[redacted]

అవగతం కావాలి కదా! **ఆత్మయొక్క మహత్తు జీవాహంకారానికి, అంటే జీవుడికి తెలియాలి కదా! అది ఎలా తెలుసుకోవాలి** అని నన్ను అడుగుతారు. ఏం చెప్ప మంటావు?" అని మరోప్రశ్న అడిగాడు శుకుడు.

దానికి బదులుగా నారదుడు, **"అహింస, ఇంద్రియాలను జయించటం, నైరాశ్యము - అంటే దేనియందూ ఆశ లేకపోవటం అనే లక్షణాలు పొందాలి".** అని చెప్పాడు. నైరాశ్యము ఆశలేకపోవటం అంటే, అది ఇతరుల విషయంలోకూడా అని అర్థం. ఎందుచేతనంటే, నన్ను గురించి నాకు ఆశ లేకపోవటం మాత్రమే అనికాదు. ఎవరన్నా వచ్చి ఆశీర్వచనం అడిగితే, జ్ఞాని ఆశీర్వచనం ఇస్తాడేకాని మమకారం పెట్టుకోడు. ఈశ్వరుణ్ణి తలచుకుని ఆశీర్వదించటమే తన కర్తవ్యం తప్ప, ఆ తరువాత వాళ్ళకోసం, మమకారంతో 'నా మాట ఊరికే పోకూడదు' అని తపనపడటం కాదు. నైరాశ్యమే, అంటే మమకారంలేకుండా ఉండటమే, తనకర్తవ్యం, 'అచపలత్వం' అన్నాడు దానిని నారదుడు. **చపలత్వం అంటే, ముందర కోరికలేకపోయినా, ఏదైనా ఒక సంఘటన జరిగినపుడు అది ఎలా ఉంటుందో దాని రుచి ఎలా ఉంటుందో ఒకమాటు చూద్దామనేటటువంటిది, తాత్కాలికమైన, అంటే లోతైన మనసు లోపలినుంచి చిత్తములోంచి కాక, ఏదో మనసు నుంచి పుట్టే చిన్న కోరిక.**


ఆ చిన్న కోరికతోకూడా చాలా పెద్దదెబ్బ తిన్నవాళ్ళ చరిత్రను పురాణం చెపుతూనే ఉంది. సుకన్య విహారానికి వెళ్ళింది. చ్యవనమహర్షి తపస్సు



శ్రీ షిర్డీ సాయిబాబా




శ్రీ భరద్వాజ మాస్టర్



శ్రీ సుబ్బరామయ్య గారు



శ్రీ వెంకయ్యస్వామి



శ్రీ దర్గాస్వామి

[redacted]

చేసుకుంటున్నాడు. ఆయనచుట్టూ పెద్ద పుట్టంతా పెరిగింది. ఆ పుట్టలోంచీ రెండు జ్యోతుల్లాగా, దీపాల్లాగా ఆయన కళ్ళు వెలుగుతున్నాయి. తనకు ఎందుకు? ఓ పుల్ల తీసుకుని పొడిచింది ఆ పుట్టలో ఆయన కళ్ళు పోయాయి. ఫలితంగా శాప గ్రస్తురాలైంది. అనవసరపు పని. దీనినే చాపల్యం అంటారు. చపలచిత్తం. **చిత్తం స్వస్థతలేక ఎందులోనో ప్రవేశించి ఏదోపని చెయ్యుటమనేది చాపల్యం, మోక్షార్థికి అది దోషమని చెప్పాడు నారదమహర్షి**, ఆ ప్రకారంగా, పై దోషాలు వర్జించి అంతర్ముఖుడైన మనుష్యుడు, కొంతకాలం మౌనియై, తటస్థుడై ఈశ్వరుడి అనుగ్రహం కోసమని వేచి ఉంటాడు. **ఆత్మ తనను తాను ఎరుక పరచుకుని తన తేజస్సుతో తనకు తానే దర్శనమయ్యే వరకు అంతర్ముఖుడై వేచి ఉండటమే తపస్సు**. నిష్క్రియుడై ఉండాలే తప్ప ఏ క్రియా తాను చేయ కూడదు. **సర్వారంభపరిత్యాగియై, జ్ఞానానికి భంగకరమైన పని చెయ్యకుండా ఉండాలే తప్ప, జ్ఞానం కొరకు అంటూ ప్రత్యేకంగా చేసే పని ఏమిలేదు.** పుణ్యంచేస్తే, అందరికీ దానం చేస్తే, గుళ్ళుగోపురాలు దర్శిస్తే జ్ఞానం. కలుగుతుందా! దానివల్ల పుణ్యం రావచ్చును, ఐశ్వర్యం రావచ్చును. దానివల్ల కొడుకులు వృద్ధిలోకి రావచ్చు. అది కాదు మోక్షార్థి చేయవలసినది. ఏ పనీ చెయ్యడు. ఏ పని చేసినా వైరాగ్యబుద్ధితో చెయ్యాలి. **తన మనుగడకు కావలసిన కనీస వసతులు ఎక్కడ లభిస్తే అక్కడ ఉండటమే!** మోక్షేచ్ఛ

కలిగిన వాళ్ళ మార్గం ఇలా ఉంటుందని ఉపదేశం చెయ్యమని శుకుడికి నారదుడు బోధచేసాడు.

తాను లేకపోతే, తన కుక్క పిల్లకు అన్నం పెట్టే వాళ్ళు కూడా లేరని, అది బ్రతకదని కొందరు వాపోతూ ఉంటారు. అలాగే తాను పదవీవిరమణ చేస్తే, చనిపోతే, తన భార్యాపుత్రులకు ఆధారం లేకుండా పోతుందని కూడా చింతిస్తూ ఉంటారు. అది నిజం కాదు. తాత్కాలికంగా అది సత్యంగా కనబడుతుందే తప్ప అది యథార్థం కాదు. అలా చెప్పినవాళ్ళు హఠాత్తుగా పోయిన తరువాత కూడా, ఇంకా అనేకమంది జీవిస్తూనే ఉన్నారు. బాగానే ఉన్నారు. ఏదో ఒకటి పొందనే పొందుతారు. **ఎవరి కర్మ వాళ్ళదే! అంతేకాని, నా మీద వాళ్ళు ఆధారపడి ఉన్నారు అని 'ఆధార-ఆధేయ భావం' మరొక జీవుడితో కల్పించుకోవటం అవిద్య, అజ్ఞానం అని పెద్దలు చెపుతున్నారు. వాస్తవానికి జీవులందరూ స్వతంత్రులే. పరస్పర సంబంధాలు కల్పితాలే.**

"మోక్షేచ్ఛ కలిగినవాడు తన మార్గాన్ని తను చూచుకోవాలి. ఒక ధర్మం కోసం మోక్షేచ్ఛను వదిలిపెట్టినవాడు మోక్షేచ్ఛ కలిగినవాడెట్లా అవుతాడు? మోక్షమందు వాడికి ఇచ్ఛ ఉండేటట్లయితే, ధర్మం కూడా అతడి దృష్టిలోకి రాకూడదు. కర్తవ్యము మొదలైన వాటిని భావనచేయటం మోక్షవిషయంలో ధర్మం కాదు.

నారదుడు తన బోధ కొనసాగించాడు. అహింసద్వారా అధర్మాన్ని ఎలా వదిలిపెట్టాలో, సంకల్పాన్ని వర్జించి ధర్మాన్ని కూడా ఎలా అధిగమించాలో ఆయన చెప్పాడు. ఆత్మయొక్క తేజోమహిమవలన, ఈ బుద్ధిని దాంట్లో అదే లీనం చేసుకుంటుంది. బుద్ధిని లయంచేసే క్రియ బుద్ధితోటే చేస్తారు కదా! మనసును నిశ్చలంగా పెట్టుకునే ప్రయత్నం దేనితో చేస్తారు? మనసుతోటే చేస్తారు. చేతులు, కాళ్ళతో చెయ్యరు కదా! ఆ ప్రయత్నంలో మనసు నిమగ్నమై కార్యోన్ముఖమవుతుంది. అలాంటి కార్యోన్ముఖమయిన మనసు లేనిదే బుద్ధి ఎలా లీనం అవుతుంది?

కాబట్టి ఆత్మయొక్క తేజోబలంచేత, దాని మహత్తుచేత ఆత్మయే స్వయంగా బుద్ధిని తనలో లీనం చేసుకుంటుంది. అందుకై మోక్షార్థి అయినవాడు నిష్క్రియుడై కర్తవ్యలక్షణాదులు ఏమీలేకుండా సర్వారంభ త్యాగిలా ఉండటమే అతడి ధర్మం. ఎప్పుడూ కూడా, సంసారంలో కలిగిన బాధలు తనవి అనుకోవటం, పొరుగూళ్ళో ఎవరికో సుఖం కలుగుతున్నదని అసూయతో తను దుఃఖపడటం ఈ రెండూ కూడా ఒకటే. తన శరీరంలో కలిగిన బాధను గురించి దుఃఖపడటం కూడా, ఇంకొకచోట ఎవరికో కలిగిన దుఃఖాన్ని చూచి తను దుఃఖించటం వంటిదే. ఈ రెండింటికీ తేడాయే లేదు. దీని అర్థం మనం ఎలా చెప్పాలి అంటే గ్రామాంతరంలో

[redacted]

ఎవరో ఉన్నాడు, వాడికి ఏదో దుఃఖం కలిగింది. అది ఎలాంటిదో, తన శరీరానికి కలిగిన దుఃఖం కూడా అలాంటిదే! అంటే ఆ దుఃఖమూ తనది కాదు. అట్టి దృక్పథం మోక్షార్థి అవలంబించాలని నారదుడి బోధ.

## శ్రీ భరద్వాజ మాస్టారు చెప్పిన ఇపుడే, ఈ జన్మలోనే ముమ్మాటికి ముక్తిని పొందే మార్గం - మహాత్ముల ముద్దుబిడ్డడు


9-4-1975, బుధవారం : మాష్టారుగారి గదికి వెళ్లేసరికి విద్యార్థి ఒకర 'శ్రీమాణిక్య ప్రభు చరిత్ర' పఠిస్తుండగా మిగిలిన విద్యార్థులు వింటున్నారు. మాష్టారు గారు ధ్యానంలో వున్నారు. 'శ్రీమాణిక్య ప్రభుచరిత్ర' అయిపోగానే, నాయన చరిత్ర (కావ్య కంఠ గణపతి ముని చరిత్ర) చదవటం మొదలుపెట్టారు. తీవ్రధ్యానంలో వున్న మాష్టారు గారు కొద్ది సేపటికి పేపరు, పెన్ను తీసికుని ఏదో వ్రాశారు. కొద్ది సేపటికి 'మెస్' కు టైంకావటంతో 'నాయన చరిత్ర' చదవటం అవగానే శ్రీ మాష్టర్ గారు ధ్యానంలో చెప్పారు. వారికి తోచిన విషయాన్ని గూర్చి ఇలా "దీన్ని చదువుతాను. జాగ్రత్తగా వినాలి", అని ఎంతో గంభీరంగా, నిదానంగా చెప్పారు. "మీకు కావలసినదంటూ జీవితాన్ని సార్థకం చేసుకొనుటకు. అవసరమయినది ఏదైనా వుంటే దానిని ఇందులో ఇప్పుడే వ్రాసాను. నేను వున్నా, లేకున్నా, ఎక్కడున్నా, మీరు నాదగ్గరున్నా, లేకున్నా, నాతో పని లేకుండా మీకు


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దత్తాస్వామి

సులభపద్ధతిలో అర్ధమగునట్లు నేను చెప్పవలసింది, చెప్పేది, చెప్పబోయేది అంటూ, ఏనాటికైనా, ఏమైనా వుంటే అది వ్రాసాను. ఇంతకన్నా చెప్పవలసింది. తెలుసుకోవలసింది లేదు. పట్టుకోడమా - విడిచిపెట్టడమా అనేది మీలో వున్నది. చివరగా ఏనాటికైనా ముందు ముందు చెప్పబోయేది ఇదే. ఇంతకన్నా కొంచెముకూడా చెప్పేది ఎక్కువగా దీనిని మించి వుండదు. అసలు ఇంత వరకూ

ఇంత సులభంగా జీవితాన్ని సార్థకం చేసికొనుటకు, ముక్తి సాధించుటకు ఇంత సులభంగా చెప్పబడలేదు అన్నారు. "ఏదినిజం? 'నిజానికి నిచ్చెనలు' (మతం ఎందుకు?) లోని సారాంశమంతా ఇందులో వచ్చింది. దీనిని పదే పదే భానవ చేసుకుంటూ పట్టుబట్టి కూర్చోన్నారంటే చాలు. ఈ సారే, ఇపుడే, ఈ జన్మలోనే ముమ్మాటికి ముక్తిని పొందుతారు. మీరున్న చోటు అపవిత్రంగా వున్నా, ఆ చోటును నా తపస్సుచేత క్షాళనం చేస్తాను. ఒక్కనెల కూర్చోన్నారంటే దానంతటదే తెలుస్తుంది. శరీరానికి అవసరమయ్యే అవసరాలు వాటంతటవే తీరిపోతాయి. ఇక్కడ ఇక చర్చలకు వీలులేదు. వాటికి స్థానముండదు. కూర్చోటమా కూర్చోకపోవటమా! ధ్యానానికి, అన్నది మాత్రమే ఇప్పుడుండేది. ఎవరికి తగినట్లు వారు అవకాశం చూసుకొని వచ్చి కూర్చొంటే చాలు! దానంతటదే సాగిపోతుంది,

[redacted]

"అని" ఇపుడు చదివేది జాగ్రత్తగా వినండి" అని శ్రీమాష్టార్ గారు అప్పటికప్పుడు వ్రాసిన "ధ్యానం" విషయాన్ని ఇలా చదివి విన్పించారు.

"అన్ని రూపాలు, అన్ని భూతాల రూపంలో గోచరించేది ఒకే ఒక విశ్వచైతన్యం. అదే మనంగా మనకనుభవమౌతూ, అదే అంతటా, అన్ని రూపాలలో ఊహాలోకంలోని వస్తుసముదాయంలోని పదార్థాల్లాగా రూపమున్నట్లు గోచరిస్తుంది. తానే అవన్నీ అన్న విషయాన్ని విస్మరించడంచేత ఆ చైతన్యమే ఆ పదార్థములతో చేయబడ్డ ఒక పరిమిత దేహమనే, మనస్సునే తనను తాను భావించుకొని, అన్యముగా జగత్తులోని వస్తు, పదార్థ, ప్రాణి, వ్యక్తులను చూస్తుంది. పిల్లవాని మనస్సలోని భయమే భూతం రూపాన్ని ధరించి వాడికి వాస్తవమన్పించినట్లు తాను పరిమితమన్న భ్రాంతి వస్తు పదార్థాది రూపాలతో వాస్తవంగా గోచరిస్తుంది.

ఆ పరిమితి నుండి విడివడడమే ముక్తి. దానికి ఇది యుక్తి. కళ్ళు మూసుకుని తన ఇంద్రియ నిర్మాణం చేతనే జగత్తు, ఇప్పుడు ఇట్లా గోచరిస్తూందని లోతుగా జ్ఞప్తి చేసుకోవాలి.

ఆ వస్తు పదార్థాది రూపాలలో తనదేహం ఒకటిగా ఉన్నట్లుగా, మెలకువ అనే మానసిక స్థితిలో వాస్తవమనిపిస్తుందని, కనుక నిద్రావస్థ

యందుండదనీ లోతుగా జ్ఞాపకం చేసుకోవాలి. తాను కేవలం నిరాకార చైతన్యమని తెలియని తనమే మనోదేహాదులు.

తర్వాత "అంతటా వ్యాపించియున్న పరమేశ్వరుడును విశ్వచైతన్యమే. దాని యొక్క భావనయే (సంస్కారమే) ఇది", అని మన మనోదేహాదుల యధార్థతత్వాన్ని దర్శించాలి. ఈ భావన ఎంతగా చేయాలంటే "ఇది దేహము, ఇది నేను" అన్న భావము అంతరించునంత తీవ్రతతో చేస్తే అంతటా విశ్వ చైతన్యమే అనుభవమవుతుంది. పూర్వ వాసనవల్ల మళ్లీ మళ్లీ చుట్టూ జగత్తూ, తన దేహమూ మనస్సుకు గోచరించి, ఆ దేహము తానన్న భావం తలెత్తుతుంది. తిరిగి పైన చెప్పిన విధంగా ఆ భావాలను మళ్ళీ మళ్ళీ నిలబెట్టడమే తపోనిష్ఠ, అంటే ఈ విధంగా తానే ఆ విశ్వచైతన్యంగా నిరంతరం గుర్తించుకోవటమే అజపాజపం. ఇదే గాయత్రీ మంత్రార్థము. ఇదే ఆత్మరతి. జ్ఞాన నేత్రముతో కాముణ్ణి నశింపజేయడమంటే ఇదే.

"నేనే దేహం" అన్న భావం విల్లును వీడిన బాణం లాగా మనస్సును వీడి అంతా విశ్వచైతన్యమన్న భావాన్ని లక్ష్యంగా చేసుకొని అందులో లయించడమే ధనుర్వేదసారం. "ఈ జగత్తంతా నిజంగా వాసనా రూపం.

వాసనా రాహిత్యం ద్వారా నిష్ప్రపంచుడు కావడమే లక్ష్యం" అని యోగవాశిష్టము కూడా చెప్తుంది.

"ఇది జగుత్తు, ఇది దేహము" అను వాసనలు ఏ చైతన్యమందు. ఉదయిస్తున్నాయో దాని యందే ఆ భావాలను తరంగాలుగా భావించి లయింపజేయాలి. గుడ్డలోని మడతను సరిదిద్దినట్లు. తద్వారా మళ్ళీ మళ్ళీ విశ్వచైతన్యుడైన పరమేశ్వరునియందు లయింపజేయాలి. అంతటా విశ్వ చైతన్యమొక్కటే గోచరిస్తున్నప్పుడల్లా తానే చైతన్య రూపుడయిన పరమాత్మ అవుతాడు. సహనము, ఓర్పు, పట్టుదలతో తిరిగి తిరిగి ఇట్లా ధ్యానిస్తుంటే అది స్థిరపడుతుంది. అదే తన రూపమని తెలుస్తుంది. భ్రాంతి ఇకరాదు. అదే ముక్తి అంటే. ఆ చైతన్యుడికి ఏ పేరూ పెట్టక అదే పరమేశ్వరుడన్న భావం కలిగి ఉ డము శ్రేయస్కరం.

"ఇది ఆ విశ్వచైతన్యుడైన పరమేశ్వరుడే" అన్న భావంతో, “ఇది నా దేహము, నామనస్సు" అనే భావాలను నశింపజేయడమే అంగన్యాస, కరన్యాసములని మంత్రశాస్త్రం చెబుతుంది. శరీరములోని వివిధ తత్వముల యెడలగల మన అజ్ఞానభావాలను ఈ విధంగా తొలగించి వాటినన్నింటిని ఈ విశ్వచైతన్యంగా దర్శించడమే సాంఖ్యయోగము. నిరంతరము మనస్సును ఈ సాధనయందే తెంపు లేకుండా నిమగ్న మొనర్చడమే సాధన.

## భక్తుల అనుభవాలు


విజయలక్ష్మి గారి ఆధార్ కార్డు కోసం ఎన్ని సార్లు ప్రయత్నించినా రాలేదు. సార్ సమాధి దగ్గర సార్ కి చెప్పుకుని వెళితే అరగంటలో ఆధార్ కార్డు ఇచ్చారు.

ఒక పెద్దాయనకు ఆరోగ్య సమస్యతో నిద్ర మధ్యలో లేచి భయంకరంగా కేకలు వేసేవాడు. ఇంట్లో ఈ విషయమై గొడవై గొలగమూడికి వచ్చాడు. సాయి మాస్టర్ నిలయంలో మెడ మీద పడుకుంటే అక్కడ పడుకున్న భక్తులు రెండో రోజు వేణుగోపాల్ గారికి ఫిర్యాదు (కంప్లైంట్) చేశారు. వేణుగోపాల్ గారు ఆయనను సార్ సమాధి ప్రక్కన పడుకోమన్నారు. ఆ పెద్దాయన అలాగే సార్ సమాధి ప్రక్కన పడుకున్నారు. రెండు రోజులలో ఆ పెద్దాయనకు గురక తగ్గిపోయింది.


రాజంపేట నుండి ఒక భక్తుడు గొలగమూడి వెంకయ్య స్వామి దర్శనం చేసుకుని సుబ్బరామయ్య సార్ సమాధి దర్శనం కోసం వచ్చాడు. సార్ సమాధి దగ్గరకి వచ్చేసరికి సాయంత్రం ఆరతి అయ్యి తర్వాత సత్సంగం జరుగుతోంది. ఆ సత్సంగంలో ఎచ్ కోమా గురించి చెప్పుకోవటంతో అంతా నవ్వుగా సాగింది. సత్సంగం అయినా తర్వాత అతను మాట్లాడుతూ తను


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దగ్గాస్వామి

ఎప్పుడూ సీరియస్ గా ఉండటమే గానీ మనస్ఫూర్తిగా నవ్వలేక పోయేవాడని, సత్సంగంలో అతనికి కావలసిన సందేశం వచ్చింది" అని చెప్పాడు.

🙏🙏🙏

## సార్ సత్సంగం (ప్రసాద్ డైరీ)

30-Dec-2003

- ద్వైవీహ్యేషా గుణమయీ: గురువు దగ్గర ఒక టెంకాయ కొట్టి, (సద్గురుని ఆశ్రయించటం) చూసుకోమంటే చూచుకోడు.
    - వైరాగ్యమనెడి (అనుభవమనెడి) కౌపీనమును తగిలించి ఏది తింటే బాగుంది, ఏదీ తినకపోతే ..
    - విషయానుభవములను విడనాడి
    - ఆత్మబోధ యనెడి తెప్పను ఆధారంగా చేసుకొని.. (ఏది నిజం, మతంమెందుకు? మొదలగు పుస్తకాలలో అర్థాన్ని - electron, proton, neutron ఈ మూడూ అంతా ఒకటి అని క్షుణ్ణంగా తెలుసుకొని). వక్కెమ్మ, నర్సమ్మ వాళ్ళందరూ క్రిందటి జన్మలలో అలా

చేసి ఉండబట్టే సద్గురువుని ఈ జన్మలో సేవించుకొనే భాగ్యం కలిగింది.

- ○ సంకల్ప వికల్పాలు జయించి : ప్రకృతి తన మాయ చేత ఎదో ఒకటి చెయ్యాలనిపించటం, ఎక్కడికో వెళ్లి రావాలనిపించటం, కొంపలు మునుకు తున్నాయని ఏదో ఒకటి చెయ్యటం ..
- ○ అహంకారంను జయించటం: స్వామి అంతా చేయిస్తున్నారని, తన వల్ల జరిగేది ఏదీ లేదని తెలుసుకోవటం మొ||

- నిద్రను జయిస్తే అన్ని విద్యలు సిద్ధిస్తాయి; awakening state. జ్ఞాన నాడి మేల్కొంటుంది.
- వెంకయ్యస్వామి చెప్పిన పనులని తు||చ|| తప్పకుండా ఆచరించటం, ప్రశ్నలు వేయకుండా ఉండటం.
- సార్ వంట - అమ్మగారు తమ చేతులతో కుక్కర్ లో గిన్నె పెట్టటం, తీయటం. ఇవి కూడా చెయ్యకూడదని స్వామి సార్ కి ప్రేరణ పెట్టటం
- ఒక భక్తునికి పెళ్ళాంతో గొడవగా ఉండటం - ధ్యానం చేసుకోవాలనే కోరిక
    - ○ సార్ సొల్యూషన్ :

- ఏ విషయమైనా మాస్టారుకి విన్నవించుకుంటే ఆయన తగిన ప్రేరణ అందరికీ కలిగిస్తారు.
- ఎక్కడ ఉన్నా ఎంతమందిలో ఉన్నా స్వామిని తలచుకోవటం, స్వామి ధ్యానంలో ఉండటం అలవాటు చేసుకోవాలి

## శ్రీ సార్ లెటర్లు

**సత్సంగంలో ఎంతసేపైనా ఉండగలగటం, మాస్టారితో సంభాషణ - క్రమ ముక్తి కి మార్గం**

గొలగమూడి

24-09-1994

పూజ్య గురుబంధు శ్రీమతి G. లక్ష్మక్క గారికి పెసల సుబ్బరామయ్య నమస్కారములు. ఉభయకుశలోపరి. ముఖ్యంగా ఈ లెటర్ వ్రాయడం, మీరు మా ఇంటిలో పాడిన రెండు పాటలు దయచేసి క్యాసెట్ చేసి పంప మనవి. క్యాసెట్టు వెల ఎంతైతే అంత పంపుతాను. తప్పకుండా చేసి పంపుతారని విశ్వసిస్తున్నాను. Registered post లో పంప ప్రార్థన.

మాస్టర్ గారితో జరిగిన సంభాషణలు మీలాంటి వారితో ఎడతెగకుండా చెప్పాలని ఉంటుంది. ఒక సన్నివేశంలో మాష్టరు గారు అంటారు, అనడమే

కాకుండా పుస్తకంలో వ్రాశారు ఎక్కడైనది గుర్తురావడం లేదు. “అందరూ ముక్తి కెళ్ళాక చివరివారు నన్ను తన వెనుక రానిస్తే చాలు” అని. ఇదే మాటను వివేకానందుడు మరొక విధంగా అంటారు. “భారతదేశంలో ఒక్కరు ముక్తి చెందుతారంటే, వెయ్యి జన్మలైనా హీన జన్మలెత్తుతాను (కుక్క, వగైరా)”. తన స్వార్థం చూచుకోవడం ఎంత హీనము. **ఇతరుల శ్రేయస్సు కొరకు పాటు పడ్డప్పుడు భగవంతుడెంత సంతోషిస్తాడు!** ఇందు మూలంగానే ఒక్క సంవత్సరం రోజులు నన్ను మా కలిచేడు గ్రామంలో శ్రీ రామాలయంలో రాత్రి ప్రతినిత్యం సాయిలీలామృతం చదువమని చెపుతూ వచ్చారు, శ్రీ స్వామి వారిని దర్శించమని చెప్పినట్లుగానే. కానీ నేనీ రెండు పనులు ఒక్క సంవత్సరం చేయకుండా మూర్ఖంగా ప్రవర్తించాను. అయితే ఆ కరుణామయుడు పట్టువీడని విక్రమాదిత్యుని వలె చివరకు ఎందుకు చదువవు? నీకు ఇబ్బంది ఏమిటి ? అని నిలదీశారు. అప్పుడు నా ఇబ్బంది చెప్పక తప్పలేదు.


ఏమిటి (ఇబ్బంది)? : శ్రీ రామాలయంలో పుస్తకం పట్టుకొని కూర్చున్నది మొదలు, కొంటెవారు ఏవో ప్రశ్నిస్తారు. వారికి నేను చెప్పే సమాధానాలు చాలవు - వారికి నాకు వాదన వస్తుంది. ఇంట్లో చదువుకుంటే ఆ బాధ లేదు కదా !


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాష్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దత్తాస్వామి

[redacted]

మాష్టరుగారు: ఓస్, దీనికా ఇన్ని రోజులు జాప్యం చేశావు. ఎవరే ప్రశ్న లేపినా వెంటనే నీవు ఎదురు ప్రశ్న వెయ్యి.

ఏమని: నీవు హృదయపూర్వకంగా అడుగుతున్నావా, ఆ ప్రశ్న?

వారు అవునంటే వెంటనే సాయిలీలామృతం గ్రంధం వారి చేతికిచ్చి, నీ ప్రశ్నకిందులో సమాధానముంది. మొదటి నుండి చివరివరకు చదువు తెలుస్తుందని చెప్పు. అలా చదివి కూడా ఇంకా ప్రశ్నిస్తుంటే ఛార్జీలు నేను భరిస్తాను, నా దగ్గరకు తీసుకురా. శ్రీ సాయిలీలామృతం అతడు పోగొట్టాడంటే నేను నీకు మరొకటిస్తాను. ఈ విధంగా నా చేత శ్రీ రామాలయంలో సత్సంగానికి నాంది పలికి, కలిచేడులో శ్రీ సాయినాధుని మందిరాన్ని ప్రారంభించి ఎందరికో వెలుగు చూపుతున్నారు. ఆ మందిరంలో సాయి నిలువడం ఎందరికి అండ అయిందో చెప్పలేను.

నాలాగ మీరు ఒక్క సంవత్సరం వెనుకాడకుండా సత్సంగం చేస్తున్నారంటే మీరెంతో అదృష్టవంతులు. **నిజంగా సత్సంగానికి వెళ్ళాకనే నా అవగాహన, Attitude towards others and the world మారింది. గనుక మన సత్సంగం మన పురోభివృద్ధికే గాక సాటివారి కొరకు ఎంతగానో ఉపయోగపడుతుంది.** నైమిశారణ్యములో మునులు ఎంతో మహా తపస్సులో ఉండి కూడా, నిత్యం మహనీయుల చరిత్ర పారాయణ, శ్రవణం

చేస్తూ ఉండినట్లు భాగవతంలోను, భారతంలోనూ తెలుస్తుంది. ఇలాంటి మహత్తరమైన సత్సంగం మనకిచ్చిన మాష్టరుగారి ఋణం ఎలా తీర్చుకోగలం.

వారు అన్నానికి జరుగని పరిస్థితిలో కూడా మననుండి ఏమి ఆశించారు? మీరెక్కడుంటే అక్కడ సత్సంగం చేయండి. అదే నాకు పదివేలన్నారు. కానీ డబ్బు ఇవ్వమని అడుగలేదు. గనుక శ్రీ మాష్టరు గారి కోరిక, ఆశయం పూర్తి చేస్తూ ఉన్నమీరు అదృష్టవంతులు.

మరొకరోజు నేను వారిని ఒంటరిగా మరొక మాట అడిగాను. సార్! ప్రపంచం తెలియకుండా ధ్యానం చేయడం నాకు ఎప్పుడు కుదురుతుంది అని. అందుకు వారన్నారు “అది మనకిప్పుడెందుకు. దానిని మనకెప్పుడివ్వాలో శ్రీ సాయినాధునకే తెలుసు. బండి రైలు track మీద ఉంటే ఎప్పుడైనా గమ్యం చేరుతుంది. తొందరెందుకు. ఒక పండు చెట్టునే పండితే ఎంత తీపిగా ఉంటుంది? అలాకాకుండా కాయకోసి పొగవేసి మాగ వేస్తే ఎంత తీపి ఉంటుంది? గనుక మనం క్రమంగా పండాలి. అంతేగానీ తొందరెందుకు. శ్రీ సాయినాధుని చేతిలో పడ్డాక ఇక మనకు కొదవేమిటి? తనకి అప్పచెప్పబడ్డ ప్రతి పైసాను భగవంతునికి

వప్పచెప్పుతాను అని ప్రతిజ్ఞ పూనిన ఆ మహనీయునికి చెందిన మనకు భయమేమిటి”. దాంతో మరలా వారినెన్నడూ అడుగలేదు.

మాష్టరుగారు వివాహం చేసుకోనని గట్టిగా పట్టారు. కానీ ఋణానుబంధాలు తీరాలని, లేకుంటే ముక్తికి అడ్డమని సాయినాధుడు వారికి వివాహం చేశారు. అయినా వారి స్థితికి, సాధనకు వివాహం, కుటుంబం అడ్డువచ్చారా? ఎంతో మంది మిత్రులను ఉన్నత స్థితికి తీసుకు వెళ్ళారు. సత్సంగమే లేకుంటే వారేమి చేయగలరు ఇతరులకు?

విద్యానగర్ లో వారు చేసిన ప్రార్ధన మహా అద్భుతమైనది గదా? “బాబా! నాకు సత్సంగమైనా ప్రసాదించు, లేక అది దొరికే చోటుకైనా నన్ను తీసుకు వెళ్ళు” అని. అనతి కాలంలో వారి ప్రార్ధన మన్నించ బడి ప్రపంచమంతా వారికి సత్సంగ మైంది. వారి గ్రంధాలు వెళ్ళిన దేశాలంతా వారికి సత్సంగాలే గదా. అట్టి మహద్భాగ్యం నాకు, మీకూ కల్గించిన శ్రీ మాస్టరుగారికి సాష్టాంగ దండ ప్రణామములర్పిస్తాను.

మీరు సత్సంగంలో ఎంతసేపైనా ఉండగలిగితే సరి. మీకు గృహనిర్వహణ ఒక డ్యూటీ. గనుక నాలాగ ఉండలేరను కుంటాను. కలిచేడులో ఒకొక్క రోజు ప్రశ్నలమూలంగా నేను సాయంత్రం 8 గం నుండి 1 గం వరకూ

[redacted]


ఇంటికి వచ్చేది లేదు. మీరలా ఉండలేరు గనుక, ప్రశ్నలకు వారంలో ఒకటి రెండు రోజులు కేటాయించుకొని మామూలు పారాయణ, భజన, ప్రసాద వినియోగం అయ్యాక ఒక గంట ప్రశ్నోత్తరములకు పెట్టుకుంటే చాలా బాగుంటుందని నా అభిప్రాయము. **Discussion లేకుండా మనం అభివృద్ధి సాధించినా, అది చాలా స్వల్పం అవుతుందని మాష్టరుగారి అభిప్రాయం. అందుకే వారు ఎప్పుడు సత్సంగం చేసినా one way traffic గా లేకుండా ప్రశ్నలకు కూడా freedom ఇచ్చేవారు. మనం కూడా అలా చేసుకుంటే వారి అడుగుజాడల్లో నడచి, వారి ఆశయానికి మనవంతు కృషి చేసి మనం వారికి సంతోషం కలిగించగలమని ఆశిస్తున్నాను.**

శ్రీ దర్గాస్వామి వారితో మీ అందరి అనుభవాలు విన్నాక, మీ మాష్టరుగారి సత్సంగ మెంత అభివృద్ధి సాధించిందో చూచి చాలా సంతోషమైనది. ఇంతకు ముందు నెల్లూరు నుండి ఒక గ్రూపు వెళ్ళి "ఆయన ఒక మామూలు వ్యక్తి " నని చెప్పారు. అది శ్రీ K.V. రంగారావు గారి మాటకు వ్యతిరేకముగా ఉంది. ఇప్పుడు మీ అనుభవాలు విన్నాక, ఆ స్వామి వారి సర్వజ్ఞత్వం, సర్వసమర్థత్వం, సర్వవ్యాపకత్వం తెలియ వచ్చింది.


మీ సత్సంగమునకు శ్రీ స్వామి వారి ఆశీస్సులు సదా ఉండాలని శ్రీ స్వామి వారిని ప్రార్థిస్తూ, మీ సత్ సంగీయులందరికీ నమస్కారములు చెల్లిస్తున్నాను. మీరందరూ శ్రీ దర్గాస్వామి వారి దర్శన భాగ్యము పొందారు.


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దత్తాస్వామి

[redacted]

వారి ఆశీస్సులు మీకందరికి ఉన్నాయి. అందునా మీది “మార్జాల కిశోర న్యాయము” ఎంత గొప్ప అదృష్టం గదా!

ఓం సాయినాధాయ నమ:

నమస్కారములతో, పె. సుబ్బరామయ్య

**-------- సద్గురు దేవా శరణం శరణం --------**

## సార్ సత్సంగం

## (అంతటా ఉండే పరమాత్మను స్మరించటం)


అంతటా ఉండే పరమాత్మను స్మరించు తల్లీ! అంతటా ఉన్నాడు పరమాత్మ అనే దాన్ని బాగా గట్టిగా స్మరించాలి అక్కడ కూర్చొని . ఇప్పుడు నా ఎదుట ఉన్నాడు నా చుట్టూ ఉన్నాడు. నా ప్రతి కణంలో కూడా ఉన్నాడు. ప్రతి కణంలో అన్నప్పుడు ఈ ప్రతి జీవ కణంలో ఏమి జరుగుతోందో ఒక తూరి యోచించు అమ్మా నీవు బాగా! ప్రతి జీవ కణంలో కూడా నిరంతరం అగ్నిహోత్రం వెలుగుతూ ఉంటుందట. అగ్నిహోత్రం అంటే మనం తిన్నటు వంటి ఆహారము ఆక్సిజన్ తో కలసి మండాలా! ఆ మండినందు వలనే శక్తి liberate అవుతోంది. అది ప్రతి నిమిషమూ జరుగుతోంది మనకు తెలియకుండానే! అది ఎట్టాంటి మంటో చూడండి. మన కళ్ళకు కనపడే మంటా అది. కళ్ళకు కనపడదు. మంట కళ్ళకు కనపడదు. కానీ వేడి

మాత్రం కనపడుతుంటుంది మన స్పర్శకు. ఈ నిరంతరం పోతూనే ఉండాలంటా ఆక్సిజన్ అక్కడకి. ఏ క్షణాన పోకుంటే ఆ క్షణాన ఆయాసం వస్తది నాకొచ్చినట్టు. కనుక ఒక్కొక్క అంశాన్ని తీసుకుని నువ్వు బాగా స్మరణ చేయి. మన చుట్టూరా ఉన్నాడు. ఎక్కడ ఉన్నాడు ఎట్లా ఉన్నాడు. నీకు నేను చెప్పబడలా! నాకంటే కొత్త ఐడియాలు నీకు రావచ్చు. అట్లా స్మరించటమే గానీ స్టీరియో టైపు అన్నమాట వెంకయ్య స్వామి అంతటా ఉన్నాడు, కుక్కలో ఉన్నాడు. నక్కలా ఉన్నాడు అన్ని జీవులలో ఉన్నాడు అనుకున్నాము కదా అది స్టీరియో, యాంత్రికము. అట్లా కాకుండా deep గా మనం స్మరించటం అంటే ఇప్పుడు నువ్వు నా లోపల ఉన్నావు నా బయట ఉన్నావు కదా! లోపల ఉండే దాన్ని ఆలోచిద్దాం ముందు. ఇది ఆలోచించు. తర్వాత ఇంకొక తూరి కిడ్నీస్ ను తీసుకో. కిడ్నీస్ గురించి ఆలోచించు. హృదయ స్పందన తీసుకొని ఆలోచించు. తర్వాత బయట అంతటా ఉన్నాడు. అంతటా ఉన్నాడు అంటే ఎంత చిత్రమైన వాడు కాకపోతే ఈ గాలిలో ఎన్ని వేలు కోట్లు ఉన్నాయో ఈ నిష్పన్ని వార్తలు. మన సెల్ కాల్స్ కొన్ని కోట్లు ఉంటూళ్ళమ్మా గాలిలో. కోట్లు ఉంటాయి, innumerable నెంబర్. డింగ్ డింగ్ డింగ్ మని కొడుతూనే ఉంటాయి. ఒకదానికొకటి క్లాష్ అవుతున్నాయా? ఒక్కోటి కూడా క్లాష్ అవ్వటం లేదే! ఎంత చిత్రమో

[redacted]

చూడండి ఆయన యొక్క మహిమ. అట్లా ఆలోచిస్తూ కూర్చో! మంచి ఆలోచన అవ్వద్ది. మంచి గా పారాయణ అవ్వద్ది. ఊరికినే పిచ్చి పిచ్చిగా ఏంటంటే వెంకయ్య స్వామి అలా పోయినాడు బాగు చేసినాడు అంటే అది ఇంతేకదా! అసలు వెంకయ్య స్వామి ఎట్లా ఉన్నాడు వెంకయ్య స్వామి ఎట్లా ఉన్నాడు మన చుట్టూ అనేది ఆలోచించాలి. అది ఆలోచించటానికి నువ్వు ట్రై చేస్తే ఆయనే ఆలోచలన్నీ ఇస్తాడు. దానికి కావలసిన బుద్ధి కుశలత ఇస్తాడు. నువ్వు రోజూ కూర్చున్నావు కనుక ఆయన దగ్గర. ఆయన ఎప్పుడెప్పుడా బటన్ వేస్తే వెలుగుదామా అని ఉన్నాడు. నువ్వు బటన్ వెయ్యడమే తప్పక తప్పక వచ్చేస్తాడు అనమాట మాట చెప్పటానికి.

## మహాత్ముల వాక్యాలు


P Subbaramaiah
August 2006

పరమ హంస యోగానంద గారి మాటలు

There should be nothing on earth that you can not give up for God If you can not renounce atleast some of your bad habits, moods and materiality for him you are a weakling and God can not be attained by weaklings. Mental strength is absolutely necessary inorder to find God.

-------- సద్గురు దేవా శరణం శరణం 🙏---------